# అక్కమ్మ అమ్మవారి పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల..

**మడకశిర టౌన్ జూన్ 29 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని 1వ వార్డు శివాపురంలో వెలసిన ఏడుగురు అక్కమ్మ గార్ల సమారాధన కార్యక్రమంలో సోమవారం ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, నాయకులతో లతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొని, అక్కమ్మ అమ్మవారి ఆశీర్వాదాలు పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి అక్కమ్మ వారి ఆలయం మరింత అభివృద్ధి చెందాలని చర్చించుకున్నారు. అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి విద్యుత్ దీపాలు వెలిగించే విధంగా విద్యతో తీగలను లాగాలని మాజీ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకు వెళ్ళగా ఆయన వెంటనే స్పందించి విద్యుత్ శాఖ ఏడి నాగన్నను ఆలయం దగ్గరకు పిలిపించి సింగల్ ఫేస్ విద్యుత్ తీగలను వెంటనే అక్కమ్మ అమ్మవారి ఆలయానికి విద్యుత్తు దీపాలు వెలిగించేలాగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆలయానికి సిసి రోడ్డు కూడా వేయిస్తానని మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి కమిటీ సభ్యులకు భరోసా ఇచ్చారు. అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ సుఖశాంతులతో , ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ చైర్మన్ లక్ష్మీనారాయణ.మాజీ కౌన్సిలర్ ఉమా శంకర్.పట్టణ ప్రధాన కార్యదర్శి తిమ్మరాజు. అన్నవరం ఆలయ కమిటీ డైరెక్టర్ రామాంజనేయులు. ఏఎంసీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బద్రినాథ్. యువత నాయకుడు అశ్వత్ నారాయణ. జిల్లా నాయకులు వడ్డే రఘురాం.స్థానిక టీడీపీ నాయకులు నరహరి. అంజి. నల్ల మల్లప్ప.జయసింహా. క్లస్టర్ కో కన్వీనర్ రవి.కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రకాశ్ రెడ్డి లేనివి మాట్లాడి మా కడుపు కొడుతున్నారు



మాట్లాడుతున్న కార్మికులు, ట్రాక్టర్ యజమానులు

**రామగిరి, జూన్ 29 ప్రభాతవార్త**

మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై ఇసుక ట్రాక్టర్ల యజమానులు, కార్మికులు మండిపడ్డారు. సోమవారం పేరూరు సమీపాన గల పెన్నానదిలో ఇసుక వేసే కార్మికులు, ట్రాక్టర్ యజమానులు మాట్లాడారు. ప్రకాశొడ్డి ఓ పత్రికలో పేరూరు ఏట్లో ఇసుకను అమ్ముకుంటున్నారని, కమిషన్లు తీసుకుంటున్నారని లేని పోని ఆరోపణలు చేసి మా కడుపుకొట్టారన్నారు. ఆయన ఆరోపణలకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రంగా హెచ్చరిస్తే ఎవరు కమిషన్లు ఇచ్చారో ఎవరు అమ్ముతున్నారో అంతవరకు ఏటిలో ఇసుకను తోలరాదని హెచ్చరించారు. దీంతో 15 రోజులకు పైగాకూలీలకు, ట్రాక్టర్ యజమానుల కు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఏటిలో ఇసుకను ప్రభుత్వ రోడ్లకు, గృహ అవసరాలకు తప్పా కర్నాటకకు కానీ ఎవరికి అమ్మలేదన్నారు. ఇలాంటి లేని పోని ఆరోపణలు చేస్తే నీకేమైనా లాభమో అని ప్రకాశిరెడ్డిని నిలదీశారు. మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని లేనిపోని ఆరోపణలు తీసుకుంటున్నారని లేని పోని ఆరోపణలు చేసి మాకడుపుకొట్టారన్నారు. ఆయనఆరోపణలకు రాప్తాడుఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్రంగా హెచ్చరిస్తే ఎవరు కమిషన్లు ఇచ్చారో ఎవరు అమ్ముతున్నారో అంతవరకు ఏటిలో ఇసుకను తోలరాదని హెచ్చరించారు. దీంతో 15 రోజులకు పైగాకూలీలకు, ట్రాక్టర్ యజమానులకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఏటిలో ఇసుకను ప్రభుత్వ రోడ్లకు, గృహ అవసరాలకు తప్పా కర్నాటకకు కానీ ఎవరికి అమ్మలేదన్నారు. ఇలాంటి లేని పోని ఆరోపణలు చేస్తే నీకేమైనా లాభమో అని ప్రకాశిరెడ్డిని నిలదీశారు. మాట్లాడేటప్పుడు నిజానిజాలు తెలుసుకుని మాట్లాడాలని లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇప్పటికైన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఇసుకన్నూరి తొలుకోవడానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు.



# శంకరేశ్వర స్వామికి విశేష పూజలు

**అగళి, జూన్29 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అగళి లో వెలసిన పురాతన శంకరేశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. వేకువజామునుండే వేదమంత్రోచరణల మధ్య స్వామికి అభిషేకాలు చేశారు. స్వామిని వివిధ రకాల పూలతో చూడముచ్చటగా అలంకరించారు మహా మంగళహారతి పంచామృతాభిషేకం అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

# డిప్యూటీ ఎంపీడీవోగా చంద్రశేఖర్

**వజ్రకరూరు జూన్ 29 ప్రభాతవార్త**



డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్

వజ్రకరూరు మండల డిప్యూటీ ఎంపీడీవో గా చంద్రశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బుక్కరాయసముద్రంలో డిప్యూటీ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. గతంలో డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న దామోదర్ రెడ్డి పదోన్నతి పై ఎంపీడీవో గా అన్నమయ్య జిల్లాకు వెళ్లారు. అప్పటినుండి గౌస్ సాహెబ్ ఇన్చార్జి గా వ్యవహరిస్తూ వచ్చారు. గ్రామపంచాయతీలలో ప్రభుత్వం అమలు చేసేటువంటి పథకాలను సక్రమంగా అమలు చేస్తానన్నారు. పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# కోడిగెనవాళ్లిలో రైతులకు వేరుశెనగ విత్తన బస్తాల పంపిణీ

**పరిగి జూన్ 29(ప్రభాతవార్త):**



విత్తన పంపిణీ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు

మండల కేంద్రంలోని కోడిగెనహళ్లి, శాసనకోట పంచాయతీలకు చెందిన రైతులకు సోమవారం వేరుశెనగ విత్తన బస్తాలను పంపిణీ చేశారు. బీసీ సంక్షేమ, జౌళి శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు కోడిగెనహళ్లి రైతు సేవ కేంద్రం వద్ద ఈ కార్యక్రమం జరిగింది.తెలుగు యువత జిల్లా కార్యదర్శి డి ఎన్ . ప్రవీణ్ రెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు కలిసి రైతులకు సుమారు 300 విత్తన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వం రైతులకు తక్కువ ధరకే నాణ్యమైన విత్తనాలు అందజేస్తోంది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పంట నష్టపోతే ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో నష్టపరిహారం జమ చేస్తుంది. వ్యవసాయం కుంటుపడకుండా రైతుల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారి రమ్య, పాల గంగాధర్, ఆనంద్, చౌడే గౌడ, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని సక్రమంగా అమలు చేయండి

**-ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు ఎస్.హరిప్రసాద్ యాదవ్**

**ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త**



కొట్టాలపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాన్న భోజనం తనిఖీచేసి విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు ఎస్.హరిప్రసాద్ యాదవ్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాన్న భోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేసి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యులు ఎస్.హరిప్రసాద్ యాదవ్ కోరారు. సోమవారం ఆయన ఉరవ కొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం కొట్టాలపల్లి గ్రామంలోని జెడ్పీ ఉన్న పాఠశాలను సందర్శించి మధ్యాన్న భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్బంగా పలువురువిద్యార్థులను పలుకరించి మధ్యాన్న భోజననాణ్యతపై ఆరాతీశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం శేషగిరి, ఉపాధ్యాయులు జయశంకర్‌తో వివిధ సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాళాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో నాలుగు తరగతి గదులు ఉండగా చిన్నపాటి వర్షానికే నీళ్లు కారుతుంటాయని, గోడలు పెచ్చులూడుతున్నాయని, స్వచ్ఛమైన తాగునీరు కూడా అందడంలేదని విద్యార్థులు ఆయన వివరించారు. ఇక్కడి సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని ఎస్.హరిప్రసాద్ యాదవ్ వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుశీల,ఉపాధ్యాయులు నాగవేణి,నరసింహులు,అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ల పంపిణీ

**రొళ్ల జూన్ 29 (ప్రభాతవార్త):**



విద్యార్థి కిట్లపై పేరు రాస్తున్న సిఆర్పిల దృశ్యం

మండలానికి చేరిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ల స్టాక్ పాయింట్ ను సోమవారం మండల విద్యాధికారి శ్రీధర్ పరిశీలించారు. మండలంలోని దొమ్మరహట్టి సమీపంలో గల బాలురు అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చేరిన యూనిఫామ్, షూస్, సాక్స్, బెల్ట్, బ్యాగ్ నాణ్యతను పరిశీలించారు. కిట్లపై ప్రతి విద్యార్థి సైజును బట్టి పేరును రాసి ఇవ్వనున్నట్లు చెప్పారు. వాటిని రెండు రోజుల్లో అన్ని పాఠశాలలకు సరఫరా చెయ్యనున్నట్లు వివరించారు. ప్రతి విద్యార్థి పేరు సైజుల వారీగా కిట్లపై వివరాలు రాయడం ఉన్నందున పంపిణీ చేయడంలో కొంత జాప్యం జరగనున్నట్లు సూచించారు. కిట్ల విషయంలో ఏవైనా సందేహాలు సమస్యలు ఉంటే మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావలసినదిగా విజ్ఞప్తి చేశారు.

# మరింత వేగంగా ఎక్కువ మందికి సేవలందించడమే లక్ష్యం..!

**- ఉరవకొండలో 'ఆపద్బాంధవ ట్రస్టు సేవా వాహనం' ప్రారంభోత్సవం**

**- ముఖ్య అతిథులుగా హాజరైన విఠల్ రుక్మిణీ ఆశ్రమ అనాథ వృద్ధులు**



ఆపద్బాంధవ సేవా వాహనాన్ని ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళితో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభిస్తున్న అనాథ వృద్ధులు

**ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త**



వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్తలు

ప్రజలకు మరింత వేగంగా, ఎక్కువ మందికి సేవలంధించడమే లక్ష్యమని ఆపద్బాంధవ ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళి అన్నారు. ఆపద్బాంధవ ట్రస్టు ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన 'ఆపద్బాంధవ సేవా వాహనం' ప్రారంభోత్సవం సోమవారం పట్టణంలోని స్థానిక విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమంవద్ద సాదాసీదాగా కొనసాగగా వృద్ధ అనాథలు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కత్తిరించి వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ట్రస్టు ఛైర్మెన్ వేల్పుల మురళి మాట్లాడుతూ అందరి సహకారం, దాతల ప్రోత్సాహంతో గడిచిన 10 సంవత్సరాలుగా ఉరవకొండ ప్రాంతం ఆపద్బాంధ ట్రస్టు సేవలు కొనసాగుతుండగ నేడు సేవా వాహనం ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ట్రస్టు ద్వారా అత్యవసర సమయంలో రక్తదాతలను బ్లడ్ బ్యాంకుకు చేర్చడం, పుట్టినరోజు, వర్ధంతుల సమయంలో అనాథలు, నిరాశ్రయులు, ఆశ్రమాల్లో ఉంటున్నవారికి భోజనాలు ఏర్పాటు చేయడం, 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సామాగ్రి పంపిణీ, అంబులెన్స్‌లు అందుబాటులోని అత్యవసర సమయాల్లో రోగులను ఆసుపత్రికి చేర్చడం, శుభకార్యాల్లో మిగిలిపోయిన ఆహారాన్ని పేదలకు అందించడం, వానరాలు, ఆవులు, కుక్కలకు పండ్లు, చలికాలంలో నిరాశ్రయులకు దుప్పట్లు అందించడం, నిత్యవసరాలు పంపిణీ, మొక్కలు నాటడం లాంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. ఆయా సేవల కోసం ఎవరైనా మొబైల్ నంబర్: 97044 19606కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఠల్ రుక్మిణీ విజయ వృద్ధ అనాథాశ్రమ నిర్వాహకులు రాంబాబు, స్థానికులు నిరంజన్‌గౌడ్, బ్యాళ్ల ప్రసాద్, లెనిన్‌బాబు, జమీల్, సునిత, రమేష్, భీమేష్, సతీష్, నవీన్, వన్నూరుస్వామి, భీమా, శ్రీనివాసులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత ఆత్మహత్య



కీర్తన (ఫైల్‌ఫోటో)

**గుత్తి, జూన్ 29 ప్రభాతవార్త**

గుత్తి మండలంలోని మార్నేపల్లి గ్రామానికి చెందిన కీర్తన (25) అనే వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబకలహాల కారణంగా ఆమె ఆదివారం రాత్రి విషపు ద్రావణం సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం ఆమెను జిల్లా కేంద్రానికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సంఘటనపై ఎస్ఐ సురేష్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సర్ కార్యక్రమంలో పాల్గొన్న మండల క్లస్టర్ కో కన్వీనర్

**అమరాపురం జూన్ 29ప్రభాతవార్త**



సర్ కార్యక్రమంలో పాల్గొన్న మంజుతారక్

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కనకనపల్లి గ్రామంలో సోమవారం సర్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల సర్వేలో అమరాపురం మండల టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కనకనపల్లి గ్రామంలోని బూత్ పరిధిలోని బిఎల్ఓ అధికారులతో గ్రామ స్థాయిలోని ఓటర్లకు సర్ కార్యక్రమంపై మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాల మేరకు అధికారుల నిర్వహించిన ఓటర్ల సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మండల వ్యాప్తంగా ప్రతి ఓ గ్రామంలోనూ సర్ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఓటర్ల జాబితాను చూసుకోవడంతో పాటు ఓటర్లు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

# ఐఐఐటి నుంచి ఐఏఎస్ వరకు... ధర్మవరం విద్యార్థినులకు బంగారు బాట

**18 మంది ఐఐఐటి విజేతలకు ఘన సన్మానం...**

**ఉచిత యూపీఎస్సీ కోచింగ్‌కు శ్రీకారం**

**ప్రతిభకు ప్రోత్సాహం... ఐఐఐటి విద్యార్థినులకు NCERT పుస్తకాల పంపిణీ**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థినుల ఘన విజయం...**

**మంత్రి సత్యకుమార్ చొరవతో ఐఐఐటి విద్యార్థినులకు ఉచిత యూపీఎస్సీ కోచింగ్**

**ధర్మవరంటౌన్, జూన్ 29 ప్రభాతవార్త**

క్రమశిక్షణతో విద్యను అభ్యసించి దేశస్థాయిలో ఉన్నత ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ గారి సూచనల మేరకు నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ హరీష్ బాబు విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ధర్మవరం పట్టణంలోని బీఎస్ఆర్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థినులు ఇటీవల ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించడం సందర్భంగా సోమవారం పాఠశాల ఆవరణలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబుతో పాటు అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ప్రతినిధులు విద్యార్థినులకు జ్ఞాపికలు, బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచి ట్రిబుల్ ఐటీలో ప్రవేశాలు సాధించడం ధర్మవరానికి గర్వకారణమన్నారు. ఈ విజయాన్ని మొదటి మెట్టుగా భావించి భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ వంటి అత్యున్నత ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకుని కృషి చేయాలని సూచించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రోత్సాహంతో విద్యార్థినుల ఉన్నత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అభిరామ్ ఐఏఎస్ అకాడమీ ద్వారా సివిల్స్ కోచింగ్‌కు సమానమైన ఉచిత శిక్షణతో పాటు అవసరమైన ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలను కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, ఇన్‌చార్జ్ ప్రకాశ్, యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శీలానాగేంద్ర, వైకె శ్రీనివాసులు,ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# పాడి రైతులకు మేలు జాతి పశుగణాభివృద్ధి ప్రధాన లక్ష్యం

**పశువైద్యాధికారులు జి వెంకటేష్, శ్రీకాంత్**



మేలు జాతి లేగ దూడలను ప్రదర్శిస్తున్న పశువైద్య అధికారులు, రైతులు

**తాడిమర్రి జూన్ 29 (ప్రభాతవార్త)**

ఆంధ్రప్రదేశ్ పశువర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ, మరియురాష్ట్రీయ గోకుల్ మిషన్, ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పశువర్ధక శాఖ కార్యాలయంలో మేలు జాతి పెయిదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనకు మండలంలోని అనేక గ్రామాల నుండి సుమారు నలభైలేగ దూడలు పాల్గొన్నాయి. అందులో నుండి ఐదు దూడలను మేలు జాతి దూడలుగా నిర్ధారించి యజమానులకు తగిన బహుమతులు అందజేశారు. ప్రదర్శనలో పాల్గొన్న మిగతా రైతుల దూడలకుతగిన ప్రోత్సాహకాన్ని అందించడంతోపాటు దూడలకు లివర్ కు సంబంధించిన మందుల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎల్‌డి, ఏడిఈ డాక్టర్ జి వెంకటేష్, ఏపీఎల్‌డిఏ, విఏఎస్, డాక్టర్‌శ్రీకాంత్, డాక్టర్‌మహమ్మద్ యునస్, తదితరులు పాల్గొన్నారు.

# స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి

**ధర్మవరం, జూన్ 29, ప్రభాతవార్త**




ఆర్డీఓ కార్యాలయ ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐవైఎఫ్ జిల్లాకార్యదర్శిసకలరాజ

ధర్మవరం పట్టణంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ కార్యాలయ ఏఓ కతిజన్ కుబ్రా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సకలరాజ విన్నవించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఆర్డీఓ కార్యాలయానికి వెళ్లి ఏఓను కలిసి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో చాలా చోట్ల స్పీడు బ్రేకర్లు లేకపోవడం వల్ల చాలా వాహనాలు వేగంగా వెళ్లడం జరుగుతోందన్నారు. దీంతో వాళు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఈ ప్రమాదాలను అరికట్టాలంటే పట్టణంలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటుచేయాలని, మ ఖ్యంగా రద్దీగా ఉన్నప్రాంతాలలో, పాఠశాలలు ఉన్న చోట, ఆర్టీసీ బస్టాండ్ ప్రాం తంలో తప్పని సరిగా వేయాలన్నారు.

# ఎమ్మెల్యే పర్యటనకు తరలి రండి

**డి.హిరెహాళ్ జూన్ 29 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న తెదేపా మండల కన్వీనర్

ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పర్యటనకు తెదేపా శ్రేణులు తరలివచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం డి. హిరెహాళ్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాలవ చేతుల మీదుగా నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. కావున ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు, గ్రామ నాయకులు, ఆయా అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# సొసైటీలు రైతుల అభివృద్ధికి మూల కేంద్రాలు

**- గోరంట్ల సొసైటీలో ఘనంగా వారోత్సవాలు...అధ్యక్షుని చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ**



జెండా ఆవిష్కరణ చేపడుతున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 29 ప్రభాతవార్త**

గోరంట్ల సహకార సంఘం సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం సహకార రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సొసైటీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు నబీరసూల్, పూల గంగాధర్, సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ సహకార రంగం అభివృద్ధి లక్ష్యంగా సభ్యుల సమస్యను తెలుసుకుని పరిష్కార మార్గాలు సూచించి సహకార సంఘం సొసైటీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సొసైటీ వారోత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరంట్ల సొసైటీ అధ్యక్షుడు చందమూరి గోపాల్‌రెడ్డి, వానవోలు సొసైటీ అధ్యక్షుడు జీవి రమణ, డైరెక్టర్ నబిరసూల్, పూల గంగాధర్, సొసైటీ బ్యాంక్ మేనేజర్ నాగభూషణ, బ్యాంకు సిబ్బంది, నారాయణమూర్తి, సొసైటీ సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి, సీఈఓ అన్వర్, సొసైటీ సిబ్బంది రవీందర్‌రెడ్డి, రాజేష్, శివనాయక్, భారతి, అనిల్, మోతిలాల్‌నాయక్, టిడిపి నాయకులు గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, రఘునాథ్‌రెడ్డి, ఆగిశం నాగరాజు, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తికి తీవ్రగాయాలు

**గుత్తి, జూన్ 29 ప్రభాతవార్త**

గుత్తి – పత్తికొండ రహదారిలోని రైల్వే కేంద్రీయ విద్యాలయం సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్రపాడు శ్రీనివాసులు అనే వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. శ్రీనివాసులు ద్విచక్రవాహనంపై వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్రంగా గాయబడిన శ్రీనివాసులును స్థానికంగా చికిత్స అనంతరం బెంగళూరుకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు పోస్ట్ మాన్ అల్లా బకాష్ పదవీ విరమణ

**పంచరత్నములు నాటక ప్రదర్శన**



పోస్ట్ మాన్ అల్లా బకాష్

**పుట్టపర్తి, జూన్ 29, ప్రభాతవార్త**

సామాజిక సేవ తత్పరుడిగా పేరొందిన పోస్ట్ మాన్ అల్లా బకాష్ మంగళవారం పదవి విరమణ పొందనున్నారు. హిందూపురం డివిజన్ పుట్టపర్తి ప్రశాంతి నిలయం పోస్టల్ కార్యాలయం నందు ఆయన 1994 నుండి పోస్ట్‌మాన్‌గా పనిచేస్తూ సేవలు అందిస్తున్నారు. ఒక చిరుద్యోగి అయినప్పటికీ తన పరిధిలో ఇతోదిక సేవలు అందిస్తూ అందరి మన్ననలు పొందారు. అలాగే నాటక రంగంలో కూడా తనదైన ముద్ర వేసుకున్నారు. ఆయన పదవీ విరమణ సందర్భంగా మంగళవారం రాత్రి 9 గంటలకు పుట్టపర్తి పట్టణంలోని పెద్ద బజారు జెండా మాను వద్ద పంచరత్నములు, గయోపాఖ్యానము, పాన్పు సీను, ఉపప్లావ్యం, శ్రీకృష్ణ రాయబారం, కర్ణ సందేశం వంటి నాటకాలను ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ఘనంగ ఏరువాక పౌర్ణమి వేడుకలు

**డి.హిరెహాళ్ జూన్ 29 ప్రభాతవార్త**



బాదనహాళ్‌లో పోటీల్లో గెలుపొందిన ఎద్దు



ఎద్దుల పోటీలకు సిద్ధంగా ఉన్న కాదలూరు రైతులు

అన్నదాతలు భక్తిశ్రద్ధలతో ఏరువాకు పౌర్ణమి వేడుకలను కుల, మత, రాజకీయాలకతీతంగ ఘనంగా నిర్వహించారు. సోమవారం డి.హిరెహాళ్ మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ఏరువాకు పౌర్ణమి పురస్కరించుకొని ఎద్దులకు సాంప్రదాయబద్ధంగ పూజలు నిర్వహించి ఎద్దులకు పరుగు పందెం పోటీలను ఏర్పాటు చేశారు. ఖరీఫ్ కు ముందు వచ్చే ఏరువాక పౌర్ణమి వ్యవసాయంకు ప్రతిష్టాత్మకంగ నిలుస్తోందని అన్నదాతలు ఆనం దంగ, ఆనవాయి తీగ, సాంప్రదాయ కళలకు అద్దం పట్టేల ఏరువాకు పౌర్ణమి జరుపు కోవడం ఆనవాయి తీగ వస్తోంది. ఏరువాకుపౌర్ణమి రోజున రైతులు ప్రకృతినిగౌరవిస్తూ భూమా తకు, పశువులకు పూజలుచేసి వ్యవసాయ పనులను ప్రారంభించి ఖరీఫ్ వ్యవసాయ సాగుకుసిద్ధంగా ఉన్నామని వర్షాలు బాగాకురవాలని కోరుకుం టూ ఆనందంగ, ఉత్సాహభరితమైన వాతావరణంలో పశువులకు పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని కదలూరు, బాదనహాళ్, పాత హడగలి, కూడ్లూరు, గొడిసెలపల్లి, దొడగట్ట తదితర గ్రామాల్లో అన్నదాతలు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. బాదన హాల్లో నిర్వహించిన ఎద్దుల పోటీలలో రైతు పరమేశ్వర్ గౌడ్ కి చెందిన ఎద్దు మొదటి స్థానంలో నిలిచింది. కాదులూరు గ్రామంలో నిర్వహించిన ఎద్దుల పోటీలలో మురిడెక్క వారి చదమయ్యకు చెందిన ఎద్దు పోటీల్లో మొదటి స్థానం సాధించింది. ఏరువాక పౌర్ణమి సందర్భంగ ఆయా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి తమ సిబ్బందిచే గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సిడిపిఓ లక్ష్మీని సస్పెన్షన్ రద్దు చేయాలి

**కలెక్టర్ ను కోరిన ఏపీ ఎన్ జి జీ వో ఎస్ అసోసియేషన్.**

**పుట్టపర్తి (కలెక్టరేట్), జూన్ 29, ప్రభాతవార్త**



కలెక్టర్ కు వినతిపత్రం సమర్పిస్తున్న ఏపీఎన్‌జిజిఓఎస్ అసోసియేషన్ నాయకులు

గత ఆరు నెలల క్రిందట సస్పెన్షన్ గురైన ధర్మవరం సిడిపిఓ లక్ష్మిని వెంటనే విధుల్లోకి తీసుకొని సస్పెన్షన్ రద్దు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ కు ఏపీ ఎన్ జి జి ఓ ఎస్ అసోసియేషన్ నాయకులు కోరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ, సిడిపిఓ లక్ష్మిని అంతేకాక గత ఆరునెలలుగా సస్పెన్షన్ కాలంలో అర్ధ జీతం చెల్లించకపోవడం చాలా విచారకరం అన్నారు. ఏ ఉద్యోగైన సస్పెన్షన్ గురి అయితే వారికి ప్రతి నెల వారి జీతం మొత్తంలో సగం చెల్లించుటకు ప్రభుత్వ నిబంధనలు ఉన్నప్పటికీ ఈ సిడిపిఓ పై కక్షపూరితంగా అర్ధ జీతం చెల్లించడం లేదని వెంటనే ఆమెకు జీతం విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లింగ రామ్మోహన్, సహాధ్యక్షులు ఈశ్వరయ్య, ఉపాధ్యక్షులు గఫూర్, జయంతి, తాలూకా అధ్యక్షులు దేవేంద్ర పాల్గొన్నారు.

## ఉరవకొండ బైపాస్ రోడ్డులో వెలగని బటర్‌ఫ్లై హైమాక్స్ లైట్లు..!

**- 70శాతం లైట్లు వెలుగడంలేదని వాపోతున్న ప్రజలు**

ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త



ఉరవకొండ బైపాస్‌లో హైమాక్స్ బటర్‌ఫ్లై లైట్లు వెలుగని దృశ్యం

ఉరవకొండ పట్టణ బైపాస్ అనంతపురం -బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో స్థానిక రాములమ్మ గుడి మొదలు నెరమెట్ల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన బటర్‌ఫ్లై హైమాక్స్ లైట్లు సరిగ్గా వెలుగడంలేదని ప్రజలు వాపోతున్నారు. నూటికి 70శాతం లైట్లు వెలుగకపోవడంతో పట్టణ శివారు కాలనీల నుండి పట్టణంలోని రాకపోకలు సాగించే ప్రజలతోపాటు జాతీయ రహదారి గుండా ప్రధాన కూడళ్లు దాటి వెళ్లే చిన్న, పెద్ద వాహనదా రులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. నిర్వహణ లోపం, నాశిరకమైన పరికరాలు ఉయోగించిన కారణంగా తరుచూ ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న విమర్శలున్నాయి. లైట్ల నిర్వహణ బాధ్యతలు చేపట్టిన ఉరవకొండ మేజర్ గ్రామ అన్ని లైట్లు వెలిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-కరపత్రాల విడుదలలో సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి, తగ్గుపర్తి చందు**



కరపత్రాలు విడుదల చేస్తునన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు తదితరులు

ఉరవకొండ, జూన్ 29 ప్రభాతవార్త

జూలై 1 నుంచి 4వ తేదీ వరకు నాలుగు రోజులపాటు కర్నూల్ నగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక, రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి తగ్గుపర్తి చందు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలో సోమవారం ఆయన స్థానిక నాయకులు, విద్యార్థులతో కలిసి శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తగ్గుపర్తి చందు మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థుల కిచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా ఏదో సాధించామన్నట్టు రెండేళ్ల పాలనపై సంబరాలు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకివస్తే వంద రోజుల్లో పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నంబర్ 77ను రద్దు చేస్తామని నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాడు హామీ ఇచ్చారని అయినా హామీను నిలబెట్టుకోలేదన్నారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు శిథిలావస్థలో ఉన్నాయని విద్యార్థులు సైతం అనేక సందర్భాల్లో పైకప్పుల పెచ్చులూడి గాయపడ్డారని వాటి పునర్ నిర్మాణం కోసం నిధులు వెంటనే నిధులు విడుదల చేయాలన్నారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిను అరికట్టాలన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిలోకేష్ నోరుమెదపకపోవడం విడ్డూరంగాఉందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం అవలంభిస్తున్నటువంటి విద్యా వ్యతిరేక విధానాలపై శిక్షణా తరగతుల్లో చర్చించి రాష్ట్రవ్యాప్తంగా సమరశీల పోరాటాలకు శ్రీకారంచుట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు రఘు, నాయకులు సిద్ధిక్, నగేష్ పాల్గొన్నారు.

## సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీడీవో

అగళి, జూన్ 29 ప్రభాతవార్త



సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎంపీడీవో

సోమవారం అగళి సచివాలయాన్ని ఎంపీడీవో గంగాధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు సిబ్బంది హాజరు పట్టిని తనిఖీ చేశారు సిబ్బంది వీళ్లకు విధులకు హాజరై ప్రజలకు సేవలు అందించాలని ఎంపీడీవో ఈ సందర్భంగా తెలిపారు.

## అధికారులు మారిన పేరు మారలేదు

వజ్రకరూర్ జూన్ 29 ప్రభాతవార్త



గత అధికారుల పేర్లతో దర్శనమిస్తున్న సమాచార బోర్డు

మండల కేంద్రంలోని చంద్రోదయ మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులు మారిన గత అధికారుల పేర్లు, వారి ఫోన్ నెంబర్లతోనే సమాచార బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో కార్యాలయంలో పనుల నిమిత్తం వచ్చిన వారు ఆ నంబర్లకు ఫోన్ చేస్తూ వారు, అటు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఏపిఎం లలిత బదిలీపై గుత్తికి వెళ్లారు. ఆమె తరువాత ఏపిఎంగా శారద కొద్దిరోజులు విధులు నిర్వహించారు. ప్రస్తుతం వీరనారప్ప ఏపీఎంగా కొనసాగుతున్నప్పటికీ ఏపిఎం లలిత పేరుని సమాచార హక్కు చట్టం బోర్డు, అంతర్గత ఫిర్యాదుల కమిటీలోను ఆమె పేరు కనబడుతోంది. పేరు మార్చడంలోనే నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బంది ఫిర్యాదులను మాత్రం పరిష్కరిస్తారని నమ్మడం ఎలా అంటూ ...! కార్యాలయానికి వచ్చేవారు చర్చించుకుంటున్నారు. తీరక లేకుండా పనిచేస్తున్నారా లేదా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో కార్యాలయ సిబ్బందికే తెలియాలి. ఇప్పటికైనా అధికారుల స్పందించి సమాచార బోర్డులలో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధికారులు వారి ఫోన్ నెంబర్లను ప్రజలకు అందుబాటులో ఉంచి వారికి సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు.

## ఉపాధ్యాయుల కొరత తీరింది: ఎంఈవో

రొళ్ల జూన్ 29(ప్రభాత వార్త):



ఎంఈఓ చేతుల మీదుగా నియమక పత్రాలను అందుకుంటున్న ఉపాధ్యాయులు

మండలంలో ఉపాధ్యాయుల కొరత తీరినట్లు ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. ఇటీవల ఎం టీ యస్ ఉపాధ్యాయులకు నిర్వహించిన బదిలీ కౌన్సిలింగ్ నందు మండలానికి 41 మంది ఎం టీ యస్ ఉపాధ్యాయులు ఎంపీపీ, యూపీ, జడ్పీ పాఠశాలలో నియమించినట్లు చెప్పారు. అలాగే ఉన్నత పాఠశాల యందు ఉన్న ఖాళీలను వర్క్ అడ్జస్ట్ మెంట్ నందు త్వరలో నియమించనున్నట్లు తెలిపారు.

## కడుపు నొప్పి తాళలేక ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య...!

ధర్మవరం,జూన్ 29, ప్రభాతవార్త



ఆత్మహత్యచేసుకున్న సంగల మహేంద్ర

కడుపు నొప్పి తాళలేక ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలోని పార్థసారధీనగర్లో ఆదివారం రాత్రి జరిగింది. వన్ టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపిన వివరాల మేరకు.... పార్థసారది నగర్ కు చెందిన ఆదినారాయణ కుమారుడు సంగల మహేంద్ర(26) గత కొంతకాలంగాకడుపు నొప్పితో, బాదపడుతుండేవాడు. దీంతో తండ్రి ఆదినారాయణ మహేంద్ర పలు ఆస్పత్రికి వైద్యచికిత్సలు చేయించాడు. అయితే కడుపు నొప్పి తగ్గలేదు. దీంతో మహేందర తాగుడుకు అలవాటుపడ్డాడు. ఈ క్రమం లో ఆదివారం రాత్రి మహేంద్ర భోజనంచేసిన తరువాత కడుపు నొప్పి రావడంతో ఇంటిలో ఉన్న మాత్రలు వేసుకుని బెడ్రూమ్లోకి వెళ్లాడు. సోమవారం ఉదయం తల్లి వెంకటరమణమ్మ బెడ్రూమ్ తలుపులు తీయగా కుమారుడు ఉరికి వేలాడుతూ కనిపించడంతో ఆమె ఒక్కసారిగా గట్టిగా అరిచింది. చుట్టుపక్కల వారు వచ్చి చూడగా అప్పటికే మహేంద్ర మృతిచెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న వన్టౌన్ పోలీసులు సంఘటనస్థలానికి వెళ్లి పరిశీలించి ఆత్మహత్యకు గల కారణాలను తల్లిదండ్రులను అడిగితెలుసుకున్నారు. తల్లి ఇచ్చిన పిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

## పెట్రోల్ పోసి హత్య చేసిన కేసులో ముద్దాయికి పది సంవత్సరాలు కఠిన జైలు శిక్ష

అమరాపురం జూన్ 29 ప్రభాతవార్త

అమరాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 2023వ సంవత్సరం జూలై నెలలో శివరం గ్రామం నందు రంగనాథ్ అనే వ్యక్తిపై పెట్రోల్ పోసి హత్య చేసిన కేసులో235(2) క్రింద ముద్దాయి మహంతేశ్ కు, సోమవారం హిందూపూర్ 2వ అదనపు సెషన్స్ న్యాయస్థానం తీర్పును వెలువరించింది. కోర్టు ముద్దాయి మహంతేశ్ ను దోషిగా నిర్ధారించి, 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు రూ. పదివేల రూపాయలు జరిమానా విధించినట్లు ఎస్సై వలి భాష తెలిపారు. జరిమానా చెల్లించని పక్షంలో కోర్టు విధించిన డిఫాల్ట్ శిక్షను కూడా అనుభవించవలసి ఉంటుంది. ఈ కేసులో దర్యాప్తు అధికారులు, సాక్షులు మరియు ప్రభుత్వ అభియోగ అధికారుల సమన్వయంతో నేరాన్ని రుజువు చేయడం ద్వారా ముద్దాయికి శిక్ష పడినది.

## పగడాల శంకరప్ప కుటుంబానికి టిడిపి అండగా ఉంటుంది

**- శ్రద్ధాంజలి ఘటించిన...బలిజ సంఘం నేతలు**

**- పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన హస్తకళల స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్**



నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

గోరంట్ల, జూన్ 29 ప్రభాతవార్త

బలిజ సామాజిక వర్గ తెలుగుదేశం పార్టీ నేత కమ్మలవాండ్లపల్లి గ్రామానికి చెందిన పగడాల శంకరప్ప అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు శంకరప్పకు భార్య మంజులమ్మ, ఇంటర్ చదువుతున్న కుమార్తె తేజస్విని, 10వ తరగతి పూర్తి చేసుకున్న కుమారుడు మనోజ్ ఉన్నారు. ఈ నేపథ్యంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో పాటు బలిజ సంఘం నాయకులు శంకరప్ప పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ హస్తకళల కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ సోమశేఖర్ కమ్మలవాండ్లపల్లికి చేరుకొని శంకరప్ప మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకరప్ప కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ముఖ్యంగా మంత్రి సవితమ్మ ఆ కుటుంబానికి అండగా నిలుస్తూ శంకరప్ప ఇద్దరు పిల్లలను మంత్రి సొంత ఖర్చులతో చదివిస్తానని హామీ ఇచ్చినట్లు సోమశేఖర్ ఆ కుటుంబానికి తెలియజేశారు. భవిష్యత్తులో అన్ని రకాలుగా పార్టీ ఆదుకుంటుందని ఆయన వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపాల్, సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్, మాజీ సర్పంచు ఉత్తమరెడ్డి, బాలకృష్ణ, మాజీ ఎంపిటిసి నాగభూషణ, రెడ్డిచెరువుకట్ట మోహన్, మండల బలిజ సంఘం నాయకులు గాజులవాండ్లపల్లి వేణుగోపాల్, సాగునీటి సంఘం అధ్యక్షులు గాజుల వేణుగోపాల్, సోమందేపల్లి బలిజ సంఘం అధ్యక్షులు అశ్వర్థనారాయణ, నాగమణి, చుండూరు బాలాజీ, చుండూరు నరేంద్ర రాయల్, చిన్న రాయల్, పసుపులేటి శ్రీనివాసులు, మల్లికార్జున, గుంటిపల్లి ఈశ్వరయ్య, ప్రభాకర్, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఏటీఎంల వద్ద సీసీకెమరాలు, సెక్యూరిటీగార్డులు ఏర్పాటుచేసుకోవాలి...!

ధర్మవరం, జూన్ 29, ప్రభాతవార్త



బ్యాంక్ మేనేజర్ కు నోటీసులు ఇస్తున్న పోలీసు

పట్టణంలోని అన్ని బ్యాంకులకు సంబంధించిన ఏటీఎంల వద్ద సీసీకెమరాలు, సెక్యూరిటీ గార్డులను ఏర్పాటుచేసుకోవాలని ఆయా బ్యాంకుల మేనేజర్లకు రాతపూర్వకంగా తెలియజేసినట్టు వన్టౌన్ సీఐ రెడ్డప్ప తెలిపారు. ఇటీవల కాలంలో ఏటీఎంల వద్ద చోరీలను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్తగా సీసీ కెమరాలు, సెక్యూరిటీ గార్డులు ఏర్పాటుచేసుకోవాలని మేనేజర్లకు సూచించామని సీఐ రెడ్డెప్ప తెలిపారు.

## ఎస్ ఐ ఆర్ సర్వే పై శిక్షణ తరగతులు

అమరాపురం జూన్ 29 ప్రభాతవార్త



మాట్లాడుతున్న అధికారుల దృశ్యం

మండల కేంద్రంలో ఉన్న హేమా మండల సమాఖ్య సమావేశ భవనంలో బిఎల్ఓలకు కు ప్రత్యేక శిక్షణ సమావేశాన్ని మండల స్థాయి అధికారులు తహసిల్దార్ హనుమంతు ఎంపీడీవో రామారావు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్, ఏవో విశ్వేశ్వర ఆరాధ్య, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విన్సెంట్ పాల్ హాజరయ్యారు. ఈ తహసిల్దార్ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం విధించిన గడువులోపు ఓటర్ల సర్ కార్యక్రమంపై సర్వేలను పూర్తి చేయాలన్నారు. ఎన్యూమరషన్ పత్రాన్ని ఎలాంటి తప్పు లేకుండా పూర్తి చేయాలని తెలియజేశారు. ఒక్కసారి ఓటు హక్కు కోల్పోయిన తర్వాత చేర్చాలంటే కష్టంగా ఉంటుంది. కావున తప్పులు లేకుండా పత్రాలను పూరించి ఆన్లైన్ నందు నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఆర్ ట్రైనర్ యంజారప్ప వీఆర్వోలు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీలలో విద్యుత్ సమస్య తీర్చేది ఎవరు

**లైన్‌మ్యాన్ దురుసు ప్రవర్తనపై ఆగ్రహం**

**- విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీలతో నిరసన**

కణేకల్, జూన్ 29 ప్రభాతవార్త



కరెంట్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్న ప్రజలు

కణేకల్ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి ఆనుకుని ఉన్న 41, సర్వే నంబర్ల పరిధిలోని కాలనీవాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ఫ్లెక్సీలతో నిరసన చేపట్టారు. విద్యుత్ సరఫరాను సక్రమంగా అందించాలని కోరినందుకు లైన్‌మ్యాన్ పరశురాం తమతో దురుసుగా ప్రవర్తించడంతో పాటు, చెప్పుతో కొడతానంటూ బెదిరించాడని కాలనీవాసులు ఆరోపించారు. ఈ ఘటనపై విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ)కి ఫిర్యాదు చేశారు. కాలనీలో విద్యుత్ సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని, ఎప్పుడు కరెంట్ వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు, శాశ్వత విద్యుత్ లైన్లు లేకపోవడంతో సొంత ఖర్చులతోనే విద్యుత్ వైర్లు లాగించుకుని విద్యుత్ వినియోగిస్తున్నామని తెలిపారు. విద్యుత్ కనెక్షన్ల కోసం భారీ మొత్తంలో ఖర్చు చేయడంతో పాటు లైన్‌మ్యాన్‌కు కూడా నగదు చెల్లించాల్సి వచ్చిందని ఆరోపించారు. అయినప్పటికీ విద్యుత్ సేవలు సక్రమంగా అందడం లేదని వాపోయారు. ఒకసారి విద్యుత్ సరఫరా నిలిచిపోతే తిరిగి పునరుద్ధరించడానికి ఆరు నుంచి పన్నెండు గంటల సమయం పడుతోందని, దీంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విద్యుత్ లేకపోవడంతో విషపూరిత పాములు సంచరిస్తుండటంతో ప్రాణభయం నెలకొంటోందని కాలనీవాసులు పేర్కొన్నారు. తమ కాలనీలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కొత్త విద్యుత్ లైన్లు వేయాలని పలుమార్లు ఏఈకి వినతిపత్రాలు అందజేసినా స్పందన లేకపోయిందని, ప్రస్తుతం కూడా స్తంభాలు వేయడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ, లైన్‌మ్యాన్ పరశురాం కాలనీవాసులతో దురుసుగా ప్రవర్తించాడనే ఆరోపణలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే కాలనీలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి శాశ్వత విద్యుత్ లైన్లు వేయడానికి అవసరమైన చర్యలను త్వరలో ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. తమ కాలనీలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని కాలనీవాసులు అధికారులను కోరారు.

## సుస్థిర భవిష్యత్తు కోసం... చిరుధాన్యాలు వాడదాం.

**బెస్ట్ యూనివర్సిటీలో... మిల్లెట్స్ మ్యాజిక్ వర్క్ షాప్**

**సుస్థిర వ్యవసాయం, ఆరోగ్యకరమైన జీవనాన్ని ప్రోత్సహం కై అవగాహన.....**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న..విశాఖ రెడ్డీస్ రీజెన రేటింగ్ హాబ్ కంట్రీ హెడ్ కిషోర్**



సమావేశంలో మాట్లాడుతున్న కిషోర్.

గోరంట్ల జూన్ 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్: బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీకి చెందిన కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ అండ్ అప్లైడ్ రీసెర్చ్ చిరుధాన్యాల పోషక, పర్యావరణ మరియు ఆర్థిక ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు "మిల్లెట్ మ్యాజిక్" పేరుతో ఒకరోజు వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించింది. వాతావరణ మార్పులను తట్టుకునే పంటలుగా మరియు సుస్థిర ఆహార వ్యవస్థలుగా చిరుధాన్యాలను స్వీకరించేలా విద్యార్థులను, రైతులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఈ వర్క్‌షాప్‌కు విశాఖపట్నంలోని రడ్డిస్ రీజెనరేటివ్ హబ్ కంట్రీ హెడ్ శ్రీ కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. తన కీలకోపన్యాసంలో, ఆయన చిరుధాన్యాల అసాధారణ పోషక విలువలను, మానవ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, ఆహార భద్రతను పెంచడంలో, వాతావరణ మార్పుల వల్ల ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించడంలో వాటి కీలక పాత్రను వివరించారు. చిరుధాన్యాలు నీరు, ఎరువులు వంటి తక్కువ వనరులతోనే అధిక స్థితిస్థాపకతను సాధించే పంటలని, అందువల్ల మారుతున్న వాతావరణ పరిస్థితులలో సుస్థిర వ్యవసాయానికి ఇవి చాలా అనువైనవని ఆయన నొక్కి చెప్పారు. కిషోర్ కుమార్ సేంద్రీయ చిరుధాన్యాల సాగు, విలువ జోడించిన చిరుధాన్యాల ఉత్పత్తులు మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో రాడిస్ రీజెనరేటివ్ హబ్ చేపట్టిన కార్యక్రమాలను పరిచయం చేయడంతో పాటు, చిరుధాన్యాల విలువ గొలుసులో వ్యవస్థాపక అవకాశాలను అన్వేషించమని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ అండ్ అప్లైడ్ రీసెర్చ్ డీన్ డా. రామ్‌గోపాల్ మోపురి; రిజిస్ట్రార్ డా. ఇమ్మాన్యుయేల్; డీన్ ఆఫ్ అకాడమిక్స్ డా. రూప్ కుమార్ ,స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్ డీన్ డా. బూపతి ప్రారంభించారు. పోషకాహార భద్రత, రైతుల జీవనోపాధి, పర్యావరణ సుస్థిరతను మెరుగుపరచడానికి సాంప్రదాయ చిరుధాన్యాల సాగును పునరుద్ధరించాల్సిన ప్రాముఖ్యత గురించి వివరించారు. వర్క్‌షాప్‌లో భాగంగా, అగ్రోనమీ విభాగం సృజనాత్మకత, అవగాహన, ఆవిష్కరణలను పెంపొందించేందుకు అనేక విద్యార్థి పోటీలను నిర్వహించింది. వీటిలో ఫార్మ్‌టుప్లేట్ ఇన్ఫోగ్రాఫిక్ పోటీ, "సుస్థిర భవిష్యత్తు కోసం చిరుధాన్యాలు" అనే అంశంపై వ్యాస రచన పోటీ, "ఒక చిరుధాన్యపు విత్తనం యొక్క జీవిత ప్రయాణం" అనే అంశంపై చిత్రలేఖన పోటీ, ఉత్తేజకరమైన షార్క్ ట్యాంక్ పిచ్ పోటీ ఉన్నాయి. ఈ చివరి పోటీలో విద్యార్థులు న్యాయనిర్ణేతల బృందం ముందు చిరుధాన్యాల ఆధారిత వినూత్న వ్యవసాయ వ్యాపార ఆలోచనలను ప్రదర్శించారు. ఈ పోటీలలో వివిధ విద్యా విభాగాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, చిరుధాన్యాలకు విలువ జోడించడం, వాటిని శుద్ధి చేయడం, మార్కెటింగ్ చేయడం మరియు సుస్థిరంగా వినియోగించడం కోసం వినూత్న భావనలను ప్రదర్శించారు. బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ ఛైర్మన్ శ్రీ భరత్ లాల్ మీనా; ఛాన్సలర్ డాక్టర్ రూప వాసుదేవన్; మరియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ నాగజ్యోతి "మిల్లెట్ మ్యాజిక్" వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులను, అధ్యాపక బృందాన్ని, నిపుణులను మరియు విద్యార్థులను అభినందించారు. సుస్థిర వ్యవసాయం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు మరియు చిరుధాన్యాల ఆధారిత సంస్థలలో ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఈ చొరవ ఒక ముఖ్యమైన ముందడుగు అని వారు ప్రశంసించారు. వాతావరణ మార్పులను తట్టుకోగల వ్యవసాయానికి మద్దతునిస్తూ, జాతీయ ఆహార మరియు పోషకాహార భద్రతకు దోహదపడే పరిశోధన, విద్య మరియు సామాజిక కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడానికి తాము కట్టుబడి ఉన్నామని విశ్వవిద్యాలయ నాయకత్వం పునరుద్ఘాటించింది. చిరుధాన్యాల సాగు, ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు మరియు సుస్థిర వ్యవసాయ అభివృద్ధి లో అందరి పాత్ర ఉండాలని కోరారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం...

**పిల్లల బంగారు భవిష్యత్తుకు..రెండు చుక్కలు..**



పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేస్తున్న డిఆర్ఎం గుప్త, ఏడిఆర్ఎం శివప్రసాద్

గుంతకల్ రైల్వే జూన్ 29 ప్రభాత వార్త

గుంతకల్ రైల్వే డివిజన్‌లో పల్స్ పోలో కార్యక్రమాన్ని గుంతకల్ డివిజన్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా మరియు ఏడిఆర్ఎం శివప్రసాద్ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ 05 సంవత్సరాలలోపు పిల్లలకు ఖచ్చితంగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియో రహిత సమాజమే లక్ష్యంగా సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని చంద్రశేఖర్ గుప్తా పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం చందమామ స్కూల్ లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో డిఆర్ఎం ఏడిఆర్ఎం , ఉమెన్ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొని కొంతమంది చిన్నారులకు స్వయంగా పోలియో చుక్కలు వేశారు. పోలియోరహితసమా జనిర్మాణమే లక్ష్యమని ఇందుకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని తెలిపారు. పిల్లలకు వేయించే ఈ రెండు చుక్కలు వారిని పోలియో బారిన పడకుండా జీవితాం తం రక్షిస్తాయన్నారు. ఏడి ఆర్ ఎం శివ ప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ,రాష్ట్ర వైద్యారోగ్య శాఖలు ఐదు సంవత్సరాల లోపు పి ల్లలందరికీ ప్రాణాంతక వ్యాధి నుండి శాశ్వత రక్షణను అందించడానికి ప్రత్యేక పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 5 ఏళ్ల లోపు వయస్సు ఉన్న ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేసే విధంగా కార్యక్రమం నిర్వహణకు ముందస్తు చర్యలు తీసుకొని రైల్వే సిబ్బందికి రైల్వే హాస్పిటల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అన్ని ప్రధాన రైల్వేస్టేషన్, రైల్వే స్కూలు మరియు రైల్వే కాలనీల యందు తదితర ప్రాంతాలలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేసి పిల్లలకు ఉచితంగా పోలియో టీకాలు వేయడం జరుగుతున్నదన్నారు. దాదాపు 200 దేశాలలో పోలియో పూర్తిగా నిర్మూలించబడిందని అయితే ఒకటి లేదా రెండు దేశాల్లో ఇప్పటికీ ఈ వైరస్ ఉండడం వల్ల ప్రపంచం మొత్తం పోలియో రహితంగా మారే వరకు నిరంతర అప్రమత్తత, టీకాల పంపిణీ అవసరమని అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పిల్లలు అంగవైకల్యాలకు గురికాకుండాకాపాడే విధంగా పల్స్ పోలియో బాధ్యతగా కార్యక్రమాలలో పాల్గొని విజయంతం చేయాలని శివ ప్రసాద్ తెలిపారు . పల్స్ పోలియో కార్యక్రమంలో రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపర్నెంట్ వేణుగోపాల్ రెడ్డి, ఉమెన్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మమతా గుప్తా, సెక్రటరీ దీపిక మరియు పిల్లల తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

## కుమారుడి పుట్టినరోజును సేవతో పంచుకున్న బంగారు చంద్ర

పరిగి జూన్ 29 (ప్రభాతవార్త)



పుస్తకాలు పంపిణీ చేస్తున్న బంగారు చంద్ర

కేకులు కట్ చేసి ఆర్భాటంగా జరుపుకునే రోజుల్లో, తన కుమారుడి పుట్టినరోజును విద్యార్థుల సేవతో జరుపుకున్నారు బీజేపీ నాయకులు, నేతలపల్లె గ్రామవాసి బంగారు చంద్ర. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నేతలపల్లెలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులందరికీ తన పెద్ద కుమారుడు సోహన్ సాయి పుట్టినరోజు సందర్భంగా సంవత్సరానికి సరిపడా రాత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా బంగారు చంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించారు. "చదువే మన భవిష్యత్తుకు బంగారు బాట. కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలి" అని పిల్లలకు స్ఫూర్తినిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహంతి మాట్లాడుతూ "చాలామంది తమ పిల్లల బర్త్‌డేలను కేకులు కట్ చేసి అట్టహాసంగా జరుపుకుంటూ ఉంటే, బంగారు చంద్ర లాంటి సమాజ సేవకులు విద్యార్థుల అవసరాలు తీరుస్తూ, వృద్ధాశ్రమాలలో పుట్టినరోజులు జరుపుకోవడం అభినందనీయం" అని కొనియాడారు. పాఠశాల తరఫున బంగారు చంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు చంద్ర సేవా దృక్పథాన్ని అభినందించారు.

## అసైన్మెంట్ భూముల్లో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోవద్దు

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**

పుట్టపర్తి, జూన్ 29, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

అసైన్మెంట్ భూములు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదలాయింపు చేయడానికి, విక్రయించడానికి అనుమతి లేదని, అటువంటి భూములను ప్లాట్లుగా చేసి విక్రయించినా, వాటికి ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగవని ప్రజలు వాటిని కొనుగోలు చేసి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ముదిగుబ్బ మండల పరిధిలోని కొన్నిప్రాంతాల్లో అసైన్మెంట్ భూములను అక్రమంగా ప్లాట్లుగా విభజించి విక్రయిస్తున్నట్లు అధికారుల దృష్టికి వచ్చిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇటువంటి అక్రమ లావాదేవీల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసైన్మెంట్ భూముల్లో ఏర్పాటు చేసిన ప్లాట్లను కొనుగోలు చేసి ఆర్థికంగా నష్టపోవద్దన్నారు. భూమి కొనుగోలు చేసే ముందు సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి, భూమి స్వభావం, యాజమాన్య వివరాలు, రికార్డులను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అసైన్మెంట్ భూములను అక్రమంగా విక్రయించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై రెవెన్యూ శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని తెలిపారు.

## సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి..జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

పుట్టపర్తి(కలెక్టరేట్), జూన్ 29, ప్రభాతవార్త

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి 271 వినతులను కలెక్టర్ స్వీకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య, ఎస్‌డిసి విజయ కుమారి, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

